*This Question Paper contains 2 Printed Pages.*

**02T(A)**

# TELUGU, Paper - II

*(First Language)*

**Parts A and B**

**Time : 2½ Hours]** **[Maximum Marks : 50**

***Instructions :***

1. *Answer the questions under **Part-A** on a separate answer book.*
2. *Write the answers to the questions under **Part-B** on the question paper itself in the space provided and attach it to the answer book of **Part-A**.*

---

## Part - A

***Time : 2 Hours*** ***Marks : 35***

**I.** **అవగాహన - ప్రతిస్పందన** **(15 మార్కులు)**

**1.** క్రింది వాక్యాలను సంఘటనా క్రమంలో అమర్చండి. **5**

(అ) పదిరోజుల్లోగా రాకపోతే వాళ్ళకు మరణదండన తప్పదని హెచ్చరించాడు.

(ఆ) హనుమంతుడు ఈ వార్తను అన్ని దిక్కులకు వేగంగా పంపాడు.

(ఇ) సుగ్రీవుడు వివిధ ప్రాంతాలలో గల వానరవీరులను రావలసిందిగా చెప్పమని హనుమంతుణ్ణి ఆజ్ఞాపించాడు.

(ఈ) ఫలితంగా కోట్లమంది వానరయోధులు కిష్కింధకు చేరుకున్నారు.

(ఉ) సుగ్రీవుని ఆజ్ఞ అలాంటిది. దానికి తిరుగులేదు.

**2.** క్రింది పద్యం చదివి, ప్రశ్నలకు జవాబులు వ్రాయండి. **5**

తలనుండు విషము ఫణికిని,
వెలయంగా తోకనుండు వృశ్చికమునకున్
తల తోక యనక యుండును
ఖలునకు నిలువెల్ల విషముగదరా సుమతీ!

**ప్రశ్నలు:**

(అ) పాముకి విషం ఎక్కడ ఉంటుంది?

(ఆ) తోకలో విషం దేనికి ఉంటుంది?

 P.T.O.

(ఇ) తల తోక యనక నిలువెల్ల విషం ఎవరికి ఉంటుంది?

(ఈ) ఈ పద్యానికి మకుటం ఏమిటి?

(ఉ) ఈ పద్యానికి శీర్షిక సూచించండి.

3. క్రింది గద్యాన్ని చదివి **ఐదు** ప్రశ్నలను తయారు చేయండి. 5

ఆంధ్రుల రాజధాని అమరావతి చారిత్రకంగా, భౌగోళికంగా, పౌరాణిక పుణ్యస్థలంగా ప్రసిద్ధి చెందింది. ప్రథమాంధ్ర రాజులైన శాతవాహనుల రాజధానియైన 'ధరణికోట' గా ప్రసిద్ధి చెందింది. కృష్ణానదీ తీరంలో వెలసిన ఈ శైవ, బౌద్ధ తీర్థస్థలం గురించి 'స్కాంధ పురాణం'లో ప్రస్తావన ఉంది. ఇక్ష్వాకులు, పల్లవులు, తూర్పు చాళుక్యులు, తెలుగు చోళులు, కాకతీయులు, విజయనగర రాజులు ఈ నగరాన్ని పరిపాలించినట్లు శాసన ఆధారాలున్నాయి. 2006వ సంవత్సరంలో ప్రపంచ బౌద్ధ మతగురువు 'దలైలామా' ఆధ్వర్యంలో కాలచక్ర మహాసభలు జరిగాయి. ఇంగ్లండులోని బ్రిటీష్ మ్యూజియంలో 'అమరావతి శిల్పకళ' అనే పేరుతో ప్రత్యేక విభాగం ఉందంటే మన రాజధాని నగర విశిష్టత ప్రత్యేకమైనదే!

## II. వ్యక్తీకరణ – సృజనాత్మకత (20 మార్కులు)

(అ) క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో సమాధానాలు వ్రాయండి. 2×2=4

4. కైకేయి పాత్ర స్వభావాన్ని సంక్షిప్తంగా వ్రాయండి.

5. వాల్మీకి రామాయణాన్ని రచించడానికి స్ఫూర్తి కలిగించిన సంఘటన ఏది?

(ఆ) క్రింది ప్రశ్నకు పది, పన్నెండు వాక్యాలలో సమాధానం వ్రాయండి. 1×6=6

6. శ్రీరామ సుగ్రీవుల మైత్రి ఎలా ఏర్పడింది?

(లేదా)

రామాయణం ద్వారా మనం తెలుసుకోవల్సిన అంశాలు ఏవి? ఎందుకు?

(ఇ) క్రింది వాటిలో ఏవేని **రెండు** ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి. 2×5=10

7. నాటితో పోలిస్తే నేటి వివాహ వేడుకల్లో వచ్చిన మార్పులు ఏమిటి? వీటి గురించి విమర్శనాత్మకంగా మీ స్నేహితునికి ఒక లేఖ రాయండి.

8. ప్రశాంతతకు, పచ్చదనానికి నిలయమైన పల్లెల గొప్పదనాన్ని వర్ణిస్తూ వ్యాసం వ్రాయండి.

9. 'స్వచ్ఛ భారత్' లో అందరూ పాల్గొనాలని కోరుతూ ఒక కరపత్రం తయారు చేయండి.

*This Question Paper contains 4 Printed Pages.*

**02T(B)**

# TELUGU, Paper - II

*(First Language)*

**Parts A and B**

**Time : 2½ Hours]** **[Maximum Marks : 50**

***Instructions :***

*Write the answers to the questions in this **Part-B** on the Question paper itself and attach it to the answer book of **Part-A**.*

## Part - B

***Time : 30 minutes*** ***Marks : 15***

**III.** భాషాంశాలు

**అ)** ఈ క్రింది వాక్యాలను ఆధునిక భాషలోకి మార్చండి. **2**

**1.** ఆ పరివ్రాజకుడు సెప్పగా విని మిక్కిలి ఖిన్నుడనయితిని.

(జ) ........................................................................................................

**2.** యాచించుకొని బ్రతుకుట కంటె మరణము శ్రేయము.

(జ) ........................................................................................................

**(ఆ)** ఈ క్రింది కర్తరి వాక్యాన్ని కర్మణి వాక్యంగా మార్చండి. **1**

**3.** కృష్ణారావు గారు ఆమోదముద్ర వేశారు.

(జ) ........................................................................................................

**ఇ)** ఈ క్రింది ప్రత్యక్ష కథనాన్ని పరోక్ష కథనంలోకి మార్చండి. **2**

**4.** ‘ప్రజ్ఞ పద్యాలు బాగా పాడింది’ అని అందరూ అన్నారు.

(జ) ........................................................................................................

**ఈ)** ఈ క్రింది జాతీయాలను వివరించండి. **2**

**5.** నీరుకారిపోవడం

........................................................................................................................

**6.** చెవినిల్లు కట్టుకొని పోరు

........................................................................................................................

**ఉ)** ఈ క్రింది పదాలను అర్థవంతంగా వాక్యప్రయోగం చేయండి. **3**

**7.** అడుగున పడిపోవు :

........................................................................................................................

**8.** అలుగులువారు :

........................................................................................................................

**9.** ఆలనాపాలనా :

........................................................................................................................

**ఊ)** ఈ క్రింది ప్రశ్నలకు సరియైన సమాధానాలు గుర్తించండి. **5**

**10.** నేను చిత్రాన్ని చూస్తున్నాను.

దీనికి వ్యతిరేక వాక్యం ఏది? [ ]

అ) నేను చిత్రాన్ని చూడలేదు.

ఆ) నేను చిత్రాన్ని చూడటం లేదు.

ఇ) నేను చిత్రాన్ని చూడను.

ఈ) నేను చిత్రాన్ని చూడబోను.

11. మాధవి ఆలోచిస్తూ, పుస్తకం చదువుతున్నది.

ఇది ఏరకమైన సంశ్లిష్ట వాక్యం? [ ]

అ) శత్రర్థకం

ఆ) అప్యర్థకం

ఇ) విధ్యర్థకం

ఈ) చేదర్థకం

12. సీత సంగీతం, నృత్యం నేర్చుకుంటుంది.

ఇది ఏ వాక్యం? [ ]

అ) సామాన్య వాక్యం

ఆ) సంయుక్త వాక్యం

ఇ) సంశ్లిష్ట వాక్యం

ఈ) మహా వాక్యం

13. 'నువ్వు పరీక్ష రాయవచ్చు.'

ఇది ఏ వాక్యం? [ ]

అ) ప్రశ్నార్థకం

ఆ) సంభావనార్థకం

ఇ) అనుమత్యర్థకం

ఈ) నిషేధార్థకం

14. 'వారందరికీ ఏమైంది?'

ఇది ఏరకమైన సామాన్య వాక్యం? [ ]

అ) నిషేధార్థకం

ఆ) విధ్యర్థకం

ఇ) ఆశీరర్థకం

ఈ) ప్రశ్నార్థకం